
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com
బుధవారం 23 ఏప్రిల్ 2025
పేజీలు 8


ప్రజ్ఞ సంచిక కోసం క్యూఆర్ కోడ్, స్కాన్ చేయండి




16,347 ఉద్యోగాలతో ఏపి డీఎస్సీ

## ఈ 45 రోజుల్లో జాబ్ కొట్టాలంటే...?


## డీఎస్సీ స్పెషల్




బయాలజీ




సాంఘికశాస్త్రం




తెలుగు




జాగ్రఫీ

సూర్య

బుధవారం | ఏప్రిల్ 23 | 2025

## 16,347 ఉద్యోగాలతో ఏపి డిఎస్సీ

# ఈ 45 రోజుల్లో జాబ్ కొట్టాలంటే...?

AP DSC NOTIFICATION

**ఎట్టకేలకు 16,347 ఉద్యోగాలతో ఎ.పి. డి.ఎస్సీ నోటిఫికేషన్ వెలువడింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నలభై ఐదు రోజులు సాధ్యమయినంత మేర డి.ఎస్సీ., ప్రిపరేషన్ ప్రపంచంలో ఉండండి. భవానీ దీక్ష లాగా, అయ్యప్పస్వామి దీక్ష లాగా ఒక 45 రోజుల దీక్ష పూనండి. డి.ఎస్సీ., దీక్ష పూనండి.**

ఎట్టకేలకు 16,347ఉద్యోగాలతో ఎ.పి. డి.ఎస్సీ నోటిఫికేషన్ వెలువడింది. దీనితో గత నాలుగేళ్ళ పైబడి ఉద్యోగార్థుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పడింది. ఇప్పుడయితే ప్రభుత్వం అనుకున్న ప్రకారం కొద్దిగా ఆలస్యం అయినా నోటిఫికేషన్ ఇచ్చింది. దీనితో ఇక ఉద్యోగార్థుల ప్రిపరేషన్ పని ప్రారంభమయింది. ఒక మనిషి జీవితం వందేళ్ళు అంటుంటాం. ఈ జీవితం సాధ్యమయినంతమేర సుస్థిరంగా సాగాలంటే ఒక గవర్నమెంట్ జాబ్ ఉంటే మంచిది. అరవై రెండేళ్ళు వచ్చేవరకు చేసే సర్వీసు కొరకు జీవితంలో ఒక్క 45 రోజులు కష్టపడలేమా? సాధ్యమయినంత మేరకు మన ప్రయత్న లోపం లేకుండా ప్రిపేరవ్వడానికి ప్రయారిటీ ఇవ్వాలి.

నోటిఫికేషన్‌లో పోస్టులు బాగానే ఉన్నాయి. చాలా వరకు స్కూలు అసిస్టెంట్ పోస్టులు కూడా జిల్లాకి వచ్చి బాగానే ఉన్నాయి. కష్టపడితే ఫలితం ఉంది. ముందు ఒక్కసారి నోటిఫికేషన్ మొత్తం అమూలాగ్రం చదవండి. తద్వారా ఒక ఐడియా తెచ్చుకోండి. మీరు డైట్‌లో రెండేళ్ళు ట్రైనింగ్ చేసింది, ఎస్.జి.టి. జాబ్ కొరకే కదా. అలానే బి.ఎడ్., చేసింది స్కూల్ అసిస్టెంట్ కొరకే కదా! మరిప్పుడు అవకాశం వచ్చింది. మీరేంటో సొసైటీకి చూపించండి.

ముందుగా ఈ నలభై ఐదు రోజుల ప్రణాళిక వేసుకోండి. రోజుకి ఇన్ని గంటలు చదవాలని ఏమీలేదు. కాకపోతే నోటిఫికేషన్ వచ్చి ఉంది కాబట్టి రోజులో ఎక్కువ వ్యవధి చదవండి. బోర్ కొడితే సబ్జక్టు మార్చి మార్చి చదవండి. గవర్నమెంట్ జాబ్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు? ఇష్టం కనుకనే బాగా బాగా ఇష్టం పెంచుకొని ప్రిపేరవ్వాలి. మీ ప్లాన్‌లో ముందు మిమ్మలను మీరు ప్రశ్నించుకోవాలి. ఏ సబ్జెక్టుకి ఎక్కువ మార్కులున్నాయి? నేను ఏ సబ్జక్ట్‌లో వీక్‌గా ఉన్నాను? ఈ రెండింటి పైన అధికంగా దృష్టి పెట్టండి.



సాధారణంగా ఎస్.జి.టి. పరీక్షలోనూ, స్కూలు అసిస్టెంట్ పరీక్షలోనూ కంటెంట్ మరియు మెథడాలజీల కు ఎక్కువ మార్కులు ఉన్నాయి. కనుక ప్రిఫరెన్స్ ఈ రెండింటికి ఇస్తే మంచిది. అలానే మీరు వీక్ గా ఉన్న సబ్జక్ట్ పైన దృష్టి పెట్టాల్సి ఉంది. మొత్తంగా సిలబస్ పై దృష్టి పెట్టండి. అదే పరిస్థితిలో ఎక్కువగా మార్కుల కేటాయింపు ఉన్న కంటెంట్‌నీ వదలకండి.

పోటీ పరీక్షల్లో ఎలా ఉంటుందంటే, చదివినవన్నీ గుర్తుండవు. కానీ పరీక్ష రాసేటపుడు గుర్తుకు అవే వస్తాయి. కనుక గాబరా పడవలసిన అవసరం లేదు. చదువుకుంటూ పోండి. అర్ధం కాని కంటెంట్‌లకి సంబంధించి యూట్యూబ్ వీడియోలని సహాయంగా తీసుకోండి.

చానాళ్ళకి వచ్చిన నోటిఫికేషన్ ఇది. కనుక మీరు ఏదయినా ప్రయివేటు జాబు చేస్తుంటే కొద్దిగా ఆర్థిక స్థోమత చూసుకొని సరిగ్గా 45 రోజుల పాటు ఆ జాబ్‌కి సెలవు పెట్టుకోండి. ప్రయివేటు స్కూళ్ళ టీచర్లుగా పనిచేసేవారు మరీ మరీ మీ లైఫ్‌ని మార్చుకోవటానికి తప్పనిసరిగా ఒక ధైర్యంతో కూడిన స్టెప్ వేయవలసి ఉంది. లేకపోతే జీవితాంతం ప్రయివేటులోనే మగ్గిపోతారు. దీనికి తోడు మంచి మే నెల. స్కూళ్ళకి సెలవులు కూడా. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోక పోతే మిమ్ములను ఎవరూ క్షమించరు.

ఈ నలభై ఐదు రోజులు మీ జీవితాన్ని మార్చేస్తాయి. ఎంతగా అంటే మీ జీవన ప్రమాణాలు పెరిగేటంతగ. మీ మాట పదిమంది వినేటంతగా. కనుక ఓర్పుతో ప్రిపరేషన్ చేయాలి. ప్రిపరేషన్‌లో కంగారు పనికిరాదు. చేసిన ప్రిపరేషన్ మీ మదికి చేరిందా లేదా అని ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవాలి. ఈ నలభై ఐదు రోజులు మనకు కాని, సంబంధం లేని విషయాలలో జోక్యం చేసుకోవద్దు. పంచాయితీలకి వెళ్ళవద్దు. జీవితం ఎటుపోయి ఎటు వస్తుందో ఎవరికీ తెలియదు. సాధ్యమయినంత మేర డి.ఎస్సీ., ప్రిపరేషన్ ప్రపంచంలో ఉండండి. భవానీ దీక్ష లాగా, అయ్యప్పస్వామి దీక్ష లాగా ఒక 45 రోజుల దీక్ష పూనండి. డి.ఎస్సీ., దీక్ష పూనండి.

ఇప్పటివరకు మీరు ఎన్నో కష్టాలు పడినారు. ఎన్నో అవమానాలు పొందారు. ఇప్పుడు మనకూ సరిగ్గా అవ కాశం వచ్చింది. సద్వినియోగం చేసుకోవాలి. మనం పడుతున్న అనేక సమస్యల నుండి విముక్తి పొందే రోజు దగ్గరలోనే ఉన్నది.

మనం డి.ఎస్సీ ప్రిపరేషన్ దీక్షలో ఉండాలి కాబట్టి ఎట్టి పరిస్థితులలోనూ మానసిక బలహీనులము కావద్దు. త్యజించాలి. గాంధీజీ అన్నట్లు "లక్ష్యం ఎంత బలంగా ఉండాలో, దాని సాధన కూడా అంతే బలంగా ఉండాలి" . మధ్యలో అస్త్ర సన్యాసం చేయకూడదు. కనుక ఏవయినా మానసిక బలహీనతలుంటే వదిలేయాలి. మనం చేయబోతున్న ఉద్యోగం చాలా చాలా గొప్పది. అది సమాజాన్ని తయారుచేసేది. జవహర్‌లాల్ నెహ్రూ గారన్నట్లు "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తయార వుతుంది". ఆ గదులలో చదువుకునే విద్యార్థులపైనే మన భావి భారతం ఆధారపడి ఉంది. కనుక చాలా జాగ్రత్తగా ఉండాలి. టీచర్ జాబ్‌లో మీరు చేరినప్పటి నుండి రిటైర్ అయ్యే వరకు, ఆనక చనిపోయే వరకు కూడా సచ్చీలంగా ఉండాలి. చాలా గొప్పదైన బాధ్యతతో కూడిన ఉద్యోగం టీచర్ ఉద్యోగం.

టీచర్ ఉద్యోగం వస్తుంది. నెలకింత జీతం వస్తుంది. ఇది ఓకే. కానీ స్కూళ్ళకి వచ్చే బిడ్డలను సొంత బిడ్డల్లా చూసుకోగలగాలి. ఈ భావన హృదయాంతరాళం నుండి రావాలి.

**సరే, పరీక్షలు వచ్చి జూన్ నెల ఆరవ తేదీ నుండి సుమారు నెల రోజుల పాటు ఆన్‌లైన్ మోడ్‌లో జరుగ నున్నాయి. కనుక సబ్జెక్టుని జాగ్రత్తగా చదవండి. అన్ని సవ్యంగా జరిగితే ఆగష్టు 15 నాటికి ఎవరైతే కష్టపడి చదివి డిఎస్సీలో సెలక్ట్ అవుతారో వారు గవర్నమెంట్ స్కూలులో డ్యూటీలో ఉంటారు.**

**బెస్ట్ ఆఫ్ లక్.**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

### దాదాపుగా పాఠ్యపుస్తకాల నుండే ప్రశ్నలు

డిఎస్సీ క్లాసులు చెప్పేటపుడు నేను చాలా సార్లు పరిశీలించాను. క్లాసులో ముగ్గురు, నలుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి చేతిలోకి పాఠ్యపుస్తకాలను తీసుకొని పెన్సిల్ తో అండర్ లైన్ చేసుకుంటూ పాఠాలు వినేవారు. డిఎస్సీలో నెగిటివ్ మార్కులు లేవు. అంతకుమించి ఇచ్చిన సిలబస్‌కే స్టిక్ ఆన్ అయి ప్రశ్నలు వస్తాయి. ముఖ్యంగా కంటెంట్‌లో ఇది జరుగుతుంది. ఎస్.జి.టి. కంటెంట్ మార్కులకి, స్కూలు అసిస్టెంట్ కంటెంట్ మార్కులకి మొత్తంగా విద్యాశాఖ సూచించిన పుస్తకాల నుండే అంటే టెక్ట్స్ బుక్స్ నుండే ప్రశ్నలు వస్తాయి. కనుక టెక్ట్స్ బుక్స్‌లోని మెయిన్ కాన్సెప్ట్‌ను చదవాలి.

నోటిఫికేషన్‌లో సిలబస్‌ని ఎంతో చక్కగా క్లారిటీగా ఇచ్చారు. ఆ సిలబస్ ప్రకారం వెళ్ళిపోవాలి. అలాగని గ్రూప్స్ లెవల్‌లో చదవకూడదు. నోటిఫికేషన్‌లో ఇబ్బంది ఏమంటే ఎస్.జి.టి.కి మూడవ తరగతి నుండి ఎనిమిదో క్లాసు వరకు పాఠ్య పుస్తకాలను, పదవ తరగతి లెవల్ వరకు పఠనం చేయాలి. అలానే స్కూలు అసిస్టెంట్స్‌కు ఆరవ క్లాసు నుండి పదవతరగతి వరకు పాఠ్యపుస్తకాలను, ఇంటర్మీడియట్ లెవల్‌లో చదవాలి. కనుక సిలబస్‌ని ఒకసారి జాగ్రత్తగా చదవండి.

### మా నాన్నగారు కూడా టీచరే:45 సంవత్సరాల సర్వీసు


డిఎస్సీ నోటిఫికేషన్ సందర్భముగా మానాన్నగారిని ఒకసారి గుర్తు తెచ్చు కుంటాను. 1951లో నాన్న ఒంగోలు లో ట్రైనింగ్ చేసి 17 సంవత్సరాలకే టీచర్‌జాబ్‌లో జాయిన్ అయ్యారు. 1994లో ఆయన రిటైర్ అయ్యారు. సుమా రుగా 45 సంవత్సరాల టీచర్ సర్వీసు చేసారు. రిటైర్ అయికూడా ఇంచు మించు 25 సంవత్సరాలు బ్రతికారు. కారణం టీచర్‌గా తను గడిపిన క్రమశిక్షణాయుత జీవితం. ఆ రోజుల్లో మా నాన్నగారు స్కూలుకి సైకిల్‌పై బయలుదేరి వెళ్తునపుడు ఊళ్లో జనాలు ఎనిమిదిన్నర సమయం అని అను కునేవారట. అంటే మా నాన్నను చూసి కరెక్ట్ టైమ్ చెప్పుకునేవారు. రామా యణ, భారత, భాగవతాలు, శతకాలు మా నాన్నకి కొట్టిన పిండి. వీటిలోని మోరల్ టాపిక్స్ పిల్లలకి బోధించేవారు. రెండు మూడుసార్లు స్కూలులో నన్ను కూడా ఈతబెత్తంతో కొట్టిన సందర్భాలున్నాయి. ఆ రోజు నాన్న వద్ద చదువు కున్న అనేకమంది విద్యార్థులు, నాతో సహా నేడు మంచి మంచి పొజిషన్స్‌లో ఉన్నారు. గురువు గొప్పతనం ఇది.

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



**ఆసియా ఖండం**

- $10^{0}11'$ దక్షిణ నుండి $81^{0}12'$ ఉత్తర అక్షాంశాల వరకు, మరియు $26^{0}2'$ తూర్పు నుండి $169^{0}40'$ రేఖాంశాల వరకు విస్తరించి ఉన్నది.
- 64.25 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది.
- ఈ ఖండంలో మొత్తం 49 దేశాలు ఉన్నాయి.
- భూమిపై 30% భూభాగాన్ని ఆక్రమించి ఉన్నది.
- భూమిపై 60% జనాభాను కలిగి ఉంది.
- ఆసియా మరియు ఐరోపా భూభాగాన్ని కలిపి యూరేషియా అని పిలుస్తారు.
- ఆసియా మరియు ఐరోపా ఖండాలలో విస్తరించి ఉన్న దేశాలు 1. రష్యా 2. టర్కీ (దీనినే ఐరోపా జబ్బు మనిషి అని పిలుస్తారు).
- భూమధ్యరేఖ వెళ్ళే ఆసియా ప్రాంతాలుః ఇండోనేషియాలోని సుమత్రా, బొర్నియో, సిలిబస్మి
- కర్కటరేఖ పోవుచున్న ఆసియా దేశాలుః సౌది అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్, ఒమన్, ఇండియా, బంగ్లాదేశ్, మయన్మార్, చైనా మరియు లైనాన్
- జనాభా పరంగా అతి పెద్దది విస్తీర్ణపరంగా 3వ అతిపెద్ద దేశము చైనా.




- యూనాన్ పీఠభూమి టిబెట్ పీఠభూమికి ఈశాన్యమున ఉన్నది.
- బాస్పరస్ జలసంధి ఆసియాను యూరప్‌ను వేరు చేస్తుంది.
- ఎర్రసముద్రం ఆసియాను ఆఫ్రికాను వేరు చేస్తుంది.
- బేరింగ్ జలసంధి ఆసియాను ఉత్తర అమెరికా నుండి వేరు చేస్తుంది.
- ప్రపంచంలో అతి లోతైన బైకాల్ సరస్సు తూర్పు సైబీరియా దక్షిణ ప్రాంతంలో ఉన్నది.
- మృత సముద్రం జోర్డాన్ మరియు ఇజ్రాయేల్ దేశాలలో ఉంది.
- ప్రపంచంలో అతి పెద్ద సరస్సు కాస్పియన్ సముద్రంలో ఉంది. ఇది యూరప్‌ను ఆసియాను వేరు చేస్తుంది.
- అమూర్ నది రష్యా, చైనా సరిహద్దుల గుండా ప్రవహించే నది.
- ఇర్రవాటే నదిని మయన్మార్ జీవధార అని పిలుస్తారు.
- యాంగ్ట్సె కి యాంగ్ నది ఆసియాలో పొడవైన నది.
- ప్రపంచంలో అతి తక్కువ తీర రేఖ గల దేశము జోర్డాన్.
- ల్యాండ్ ఆఫ్ మౌంటెన్స్ అండ్ రివర్స్ – మయన్మార్
- ఈ ఖండంలో అతి పెద్ద దేశం – రష్యా, అతిచిన్న దేశం మాల్దీవులు.
- దస్త్–ఐ–కలిర్ : ప్రపంచంలోకెల్లా అతిపెద్ద సాల్ట్ డిజర్ట్ ఉత్తర ఇరాన్‌లో ఉంది.
- రుబ్–అల్–కలి ఎడారి : సౌది అరేబియా దక్షిణ ప్రాంతంలో ఉంది. దీనినే ఎమ్ప్టీ క్వార్టర్ అని పిలుస్తారు.



పాదం సుధాకర్
(ఫ్యాకల్టీ)




# డిఎస్సీ సందేహాలు-సమాధానాలు

**ఆంధ్రప్రదేశ్‌లో 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ 2025 విడుదల చేశారు. అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ విద్యాశాఖ వెబ్‌సైట్ https://apdsc.apcfss.in లో చూడవచ్చు. నోటిఫికేషన్ వివరాలను, సందేహాలు....సమాధానాలను పరిశీలిద్దాం...**

రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటిలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ 6599, స్కూలు అసిస్టెంట్ టీచర్స్ 7487 ఉన్నాయి. కర్నూలులో అత్యధికంగా 2645 పోస్టులు ఉన్నాయి.

**మే 15 వరకు దరఖాస్తుల స్వీకరణ :**

ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఏపీ మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్**

- ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపులు, దరఖాస్తుల స్వీకరణ తేదీలు: ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు
- మాక్ టెస్ట్‌లు: మే 20 నుంచి
- హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ తేదీ: మే 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ఏపీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు
- ప్రాథమిక కీ విడుదల: అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక కీ విడుదల
- అభ్యంతరాల స్వీకరణ: ఆ తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ
- ఫైనల్ కీ: అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది కీ విడుదల
- మెరిట్ జాబితా: ఫైనల్ కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత విడుదల

**ఖాళీల వివరాలు :**

ఈ మెగా డీఎస్సీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088 పోస్టులు ఉన్నాయి. ఇందులో అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599 ఉన్నాయి, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు కలిపి 14,088 పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో జోన్-1లో 400, జోన్-2లో 348, జోన్-3లో 570, జోన్-4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 పోస్టులు, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881 పోస్టులు, జువెనైల్ పాఠశాలల్లో 15 పోస్టులు, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి.

**మెగా డిఎస్సీ - సందేహాలు....సమాధానాలు..**

**1. ప్రస్తుత మెగా డీఎస్సీలో ఎన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తున్నారు?**

జ. మెగా డీఎస్సీ ద్వారా 16347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నారు.

**2. ఈ పోస్టులు ఏఏ యాజమాన్యాలలో ఉంటాయి?**

జ. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్, జువనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఖాళీలతో పాటు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలస్త్రు, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలు, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తారు.

**యాజమాన్యముల వారీగా ఖాళీల వివరాల**

| వ.నెం. | డిపార్ట్‌మెంట్ | మొత్తం ఖాళీలు |
|---|---|---|
| 1. | ఎమ్.పి., జడ్.పి., మున్సిపల్ & మున్సిపల్ కార్పోరేషన్ | 13192 |
| 2. | ఎపిఎమ్ఎస్ | 286 |
| 3. | ఎపిఆర్ఇఐఎస్ | 190 |
| 4. | ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ | 439 |
| 5. | బిసిడబ్ల్యుఆర్ఇఐఎస్ | 170 |
| 6. | టిడబ్ల్యు ఆశ్రమ్ | 881 |
| 7. | టిడబ్ల్యు గురుకులం | 1143 |
| 8. | వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ | 31 |
| 9. | జువనైల్ వెల్ఫేర్ | 15 |
| | **మొత్తం** | **16347** |

**3. మొత్తం ఖాళీలు ఎన్ని ?**

16347

**4. డిఎస్సీ ద్వారా నింపబోతున్న పోస్టుల వివరాలు తెలపండి?**

జ. మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తారు.

సెకండరీ గ్రేడ్ టీచర్స్ (సాధారణ పాఠశాలలు)
స్కూలు అసిస్టెంట్ టీచర్స్ (సాధారణ పాఠశాలలు)
సెకండరీ గ్రేడ్ టీచర్స్ (స్పెషల్ ఎడ్యుకేషన్ - ప్రత్యేక పాఠశాలలు)
ట్రైన్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (స్పెషల్ ఎడ్యుకేషన్ - ప్రత్యేక పాఠశాలలు)
ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (స్పెషల్ ఎడ్యుకేషన్ - ప్రత్యేక పాఠశాలలు)
పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్స్ (సొసైటీ పాఠశాలలు)
ట్రైన్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (సొసైటీ పాఠశాలలు)
ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (సొసైటీ పాఠశాలలు)
ఫిజికల్ డైరెక్టర్స్ (సొసైటీ పాఠశాలలు)
ప్రిన్సిపాల్ (సొసైటీ పాఠశాలలు)

1) School Education Department - GOVT/ZP/MPP/MPL (District Level)

| Sl.No | District | SA-LANG-I | SA-HINDI | SA-ENG | SA-MATHS | SA-PS | SA-BS | SA-SOCIAL | SA-PE | SGT | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 37 | 11 | 65 | 33 | 14 | 34 | 70 | 81 | 113 | **458** |
| 2 | Vizianagaram | 14 | 14 | 23 | 8 | 32 | 20 | 62 | 63 | 210 | **446** |
| 3 | Visakhapatnam | 26 | 28 | 55 | 59 | 39 | 58 | 91 | 139 | 239 | **734** |
| 4 | East Godavari | 65 | 78 | 95 | 64 | 71 | 103 | 132 | 210 | 423 | **1241** |
| 5 | West Godavari | 42 | 61 | 84 | 40 | 40 | 64 | 103 | 181 | 420 | **1035** |
| 6 | Krishna | 39 | 25 | 93 | 52 | 54 | 142 | 135 | 123 | 545 | **1208** |
| 7 | Guntur | 42 | 57 | 69 | 35 | 58 | 86 | 109 | 166 | 521 | **1143** |
| 8 | Prakasam | 39 | 23 | 95 | 94 | 24 | 70 | 106 | 72 | 106 | **629** |
| 9 | SPS Nellore | 39 | 18 | 84 | 63 | 76 | 63 | 103 | 107 | 115 | **668** |
| 10 | Chittoor | 38 | 17 | 104 | 30 | 29 | 63 | 130 | 86 | 976 | **1473** |
| 11 | Kurnool | 82 | 114 | 81 | 90 | 66 | 74 | 112 | 209 | 1817 | **2645** |
| 12 | YSR Kadapa | 34 | 18 | 81 | 44 | 30 | 53 | 65 | 82 | 298 | **705** |
| 13 | Anantapuramu | 37 | 28 | 103 | 43 | 66 | 72 | 111 | 145 | 202 | **807** |
| | **Total** | **534** | **492** | **1032** | **655** | **599** | **902** | **1329** | **1664** | **5985** | **13192** |

**5. అప్లికేషన్ నింపడంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?**

జ. డీఎస్సీ అప్లికేషన్‌లో మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో వ్యక్తిగత సమాచారం, రెండవ భాగంలో విద్యా అర్హతలు, అర్హత కలిగిన పోస్టుల వివరాలు, మూడవ విభాగంలో ఫీజు చెల్లింపు వివరాలు ఉంటాయి. ఒకటి రెండు విభాగాలలో అంశాలను అభ్యర్థి ఎన్నిసార్లైనా ఎడిట్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారంలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకున్న తర్వాత మాత్రమే సబ్మిట్ చేయాలి. మూడు విభాగలలోని వివరాలను నింపిన తరువాత అర్హత కలిగిన మరియు ఎంపిక చేసుకున్న పోస్టులను బట్టి ఒక్కొక్క పోస్టుకు రూ.750 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మూడవ విభాగంలో ఎలాంటి సవరణలకు అవకాశం లేదు.

**6. గత డిఎస్సీలో ఫీజు చెల్లించిన వారు మరలా తిరిగి ఫీజు చెల్లించవలసిన అవసరం ఉందా?**

జ. గత డిఎస్సీలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రస్తుతం ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. కానీకొత్తగా దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి సబ్మిట్ చేయాలి. అభ్యర్థి గతంలో దరఖాస్తు చేసిన దానికన్నా ఎక్కువ సబ్జెక్టులకు లేదా పోస్టులకు దరఖాస్తు చేయదలచినట్లయితే ఆ పోస్టులకు మాత్రమే పోస్టుకు 750 రూపాయల చొప్పున అదనంగా ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

**7. దరఖాస్తు నింపటానికి ఎప్పటి వరకు అవకాశం ఉంటుంది?**

జ. మెగా డిఎస్సీ అభ్యర్థులు 20-04-2025 తేదీ నుండి 15-05-2025 తేదీ వరకు ఫీజు చెల్లించి దరఖాస్తు నింపుకోవచ్చు.

**8. మెగీ డిఎస్సీ పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే ఏమి చేయాలి?**

జ. మెగా డిఎస్సీకి సంబంధించిన పూర్తి వివరాల కోసం https://apdsc.apcfss.in వెబ్సైట్ ద్వారా నోటిఫికేషన్ ఇన్ఫర్మేషన్ బులిటిన్స్, సిలబస్, ఖాళీల వివరాలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

**9. మెగా డిఎస్సీ రాయాలంటే టెట్‌లో కనీస అర్హత మార్కులు ఎన్ని?**

జ. ఓసి అభ్యర్థులు 60% (90 మార్కులు) బిసి అభ్యర్థులు 50%(75 మార్కులు), యస్.సి., ఎస్.టి, వికలాంగ అభ్యర్థులు 40% (60 మార్కులు) కనీస అర్హత మార్కులు పొందాలి.

**10. అభ్యర్థి తన సర్టిఫికేట్లను ఎప్పుడు అప్లోడ్ చేయాలి?**

జ. అభ్యర్థి దరఖాస్తును నింపిన తరువాత అభ్యర్థి తప్పనిసరిగా తన సర్టిఫికేట్లను అప్లోడ్ చేయాలి.

**11. మెగా డిఎస్సీలో రిజర్వేషన్లు ఎలా అమలు పరుస్తారు?**

జ. జి.ఓ. 77, తేది. 02-08-2023, సాధారణ పరిపాలన శాఖ ఇచ్చే తదుపరి ఉత్తర్వులను అనుసరించి వర్టికల్ మరియు హారిజన్టల్ రిజర్వేషన్లు అమలు పరుస్తారు. హారిజన్టల్ రిజర్వేషన్లో 4 విభాగాలకు రోస్టర్ పాయింట్లు ముందుగా కేటాయింపబడవు. అభ్యర్థులు ఈ విషయంలో ఎలాంటి అపోహాలకు లోను కావద్దు.

**12. హారిజన్టల్ రిజర్వేషన్‌లో మహిళలకు రిజర్వేషన్ ఏ విధంగా అమలు చేస్తారు?**

జ. 100 సైకిల్ హారిజన్టల్ రిజర్వేషన్ అమలు జరుగుతుంది. జి.ఓ. 77 తేది. 02-08-2023, ఉత్తర్వు ప్రకారం హారిజన్టల్ రిజర్వేషన్ విభాగాలకు రోస్టర్ పాయింట్లను ముందుగా నిర్ధారించకుండా అమలు చేయడం జరుగుతుంది.

**13. దరఖాస్తు చేసుకునే సమయంలో అర్హత గల పోస్టులకు ఆప్షన్ ఎంపిక ఎలా చేసుకోవాలి?**

జ. అభ్యర్థి తన విద్యార్హతలు బట్టి ఏయే పోస్టులకు అర్హులవుతారో అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ తెలియజేస్తుంది. అర్హత గల పోస్టులకు అభ్యర్థి తన ఆసక్తి మేరకు వరుస క్రమంలో ఎంపిక చేసుకోవాలి. ఒకసారి పోస్టుల ప్రాధాన్యత క్రమాన్ని (ఆప్షన్లు) ఎంపిక చేసుకున్న తరువాత మార్చుకోవటానికి ఎలాంటి అవకాశం ఉండదు కాబట్టి అభ్యర్థి జాగ్రత్తగా ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి.

**14. మొదటి పోస్టు ప్రాధాన్యతా క్రమానికి (ఆప్షన్‌కు) అభ్యర్థి ఎంపిక కాకపోతే ఇక ఉద్యోగం రాదా?**

జ. అభ్యర్థి తాను ఎంపిక చేసుకున్న మొదటి పోస్టు ప్రాధాన్యత క్రమానికి ఆప్షన్‌కు ఎంపిక కాకపోతే అతని పేరు రెండవ ఆప్షన్‌కు బదిలీ అవుతుంది. అది కూడా రాకపోతే మూడవ ఆప్షన్‌కు బదిలీ అవుతుంది. ఈ విధముగా చివరి ఆప్షన్ వరకు కొనసాగుతుంది. ఒకవేళ అభ్యర్థి మొదటి ఆప్షన్‌కు ఎంపికైతే మిగిలిన ఆప్షన్లు రద్దు అవుతాయి. ఒక పోస్టుకు ఎంపికైన తరువాత ఎట్టి పరిస్థితులలోనూ పోస్ట్ మార్చుకోవటానికి అవకాశం లేదు.

**15. మెగా డిఎస్సీకి వయో పరిమితి ఏమిటి?**

జ. 01-07-2024 నాటికి 18 సంవత్సరాల కన్నా తక్కువ 44 సంవత్సరాల కన్నా ఎక్కువ ఉండరాదు. రిజర్వుడు కేటగిరి అభ్యర్థుల గరిష్ట వయస్సు 49 సంవత్సరాలు, దివ్యంగులకు గరిష్ట వయస్సు 54 సంవత్సరాలుగా ఉంటుంది. ఎక్స్ సర్వీస్ మెన్ విభాగంలో నిబంధనలు అనుసరించి వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.

**16. షెడ్యూల్డు కులాల వర్గీకరణను ఎలా అమలు చేస్తారు?**

జ. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు కులాల వర్గీకరణకై విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర సంఖ్య 7, తేది. 18-04-2025, సాధారణ పరిపాలన శాఖ నియమావళి ఆధారముగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 విభావలుగా నిర్ధారిత శాతం మేరకు షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ అమలు జరుగుతుంది.

**17. మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఎలా అమలు చేస్తారు?**

జ. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 00, తేది. 00-04-2025 మేరకు రాష్ట్ర ప్రభుత్వ నియమావళిని అనుసరించి అభ్యర్థుల అర్హతల మేరకు 3% స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

**18. అభ్యర్థులు తమకు ఎదురయ్యే సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలి?**

జ. మెగా డిఎస్సీలో దరఖాస్తు చేయడం హాల్ టికెట్, పరీక్ష కేంద్రాలు తదితరాల గురించి సహాయం కోసం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు. ఫోన్ నెంబర్లు ఇన్ఫర్మేషన్ బులిటిన్ ఇవ్వబడ్డాయి.

## నార్మలైజేషన్ నష్టమా... లాభమా..?

డీఎస్సీ నియామక పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో నార్మలైజేషన్ విధానాన్ని పాటించనున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఒకే సబ్జెక్టుకు రెండు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ సెషన్లలోనూ పరీక్షలు నిర్వహించే అవకాశముంది. ఒక పేపర్ ఈజీగా లేదా మధ్యస్తంగా.. మరో పేపర్ కఠినంగా వస్తే ఆయా సెషన్‌లో పరీక్షకు హాజరైన వారికి ఇబ్బందులు తలెత్తే అవకాశముంది. దీంతో సులభంగా ప్రశ్నలొచ్చిన వారికి లాభం జరగగా, కఠినంగా వచ్చినవారికి నష్టం కలిగే అవకాశం ఉంది. గతంలో ఆఫ్‌లైన్‌లో ఈ పరీక్ష నిర్వహించడం వల్ల అభ్యర్థులందరికీ ఒకే ప్రశ్నపత్రాన్నిచ్చేవారు. పేపర్ల మూల్యాకంనంలో ఇబ్బందులొచ్చేవి కాదు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో అభ్యర్థులకు నార్మలైజేషన్ బెదురు పట్టుకుంది. నిజానికి ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షలన్నింటిలోనూ నార్మలైజేషన్ విధానం అమవుతుంది. నార్మలైజేషన్‌లో భాగంగా సులభంగా వచ్చిన పేపర్లను, కఠినంగా వచ్చిన పేపర్లను అంచనావేసి సరాసరి మార్కులేస్తారు. ఈ విధానంలో సులభంగా వచ్చిన వారికి కొన్ని మార్కులు కోత విధించి, కఠినంగా వచ్చిన వారికి కొన్ని మార్కులు కలుపుతారు. ఇది ప్రశ్నల తీరును బట్టి.. సబ్జెక్టు నిపుణుల విచక్షణ మేరకే జరుగుతుంది. ఫలితంగా ఎవరికి ఎన్ని మార్కులు వస్తాయో ఖచ్చితంగా అంచనా వేసే అవకాశం ఉండదు. దీంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డియస్సీ టెట్ ప్రత్యేకం సాంఘికశాస్త్రం




**భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపన**

- సా.శ. 1600 సం.లో ఈస్ట్ ఇండియా కంపెనీ ఎవరి నుండి వర్తకం కోసం గుత్తాధిపత్యాన్ని పొందింది?
- ఎలిజబెత్-1 రాణి నుండి రాయల్ చార్టర్ ద్వారా
- భారతదేశానికి సముద్రమార్గాన్ని కనిపెట్టినది - వాస్కోడిగామా (సా.శ. 1498)
- యూరోపియన్లు భారతదేశంలో కొనడానికి ఆసక్తి చూపిన వస్తువులు - పత్తి, శిల్క్, లవంగాలు, మిరియాలు, యాలుకలు
- ఆర్కోట్ యుద్ధం జరిగినది - సా.శ 1764. అన్వరుద్దీన్ మరియు ఫ్రెంచ్ సైన్యాల మధ్య. అన్వరుద్దీన్ చిన్న ఫ్రెంచ్ సైన్యం చేతిలో ఓడిపోయాడు.
- ముజఫర్‌జంగ్‌ను దక్కన్ నవాబు చేసింది - ఫ్రెంచ్ గవర్నర్ డూప్లె
- దక్కన్ నవాబుగా చేసినందుకు ముజఫర్ జంగ్ ఫ్రెంచ్ వారికి బహుమానంగా ఇచ్చినది - పాండిచ్చెరిలోని కొంతభాగం, మచిలీపట్నం, కంపెనీకు 50వేలు, ఫ్రెంచ్ సైనానికి 50 వేలు, డూప్లేకు లక్ష, 20 లక్షల విలువ చేసే జాగీరు
- ప్లాసీ యుద్ధం జరిగినది - సా.శ. 1757
- ప్లాసీ యుద్ధంలో ఆంగ్లేయులు ఓడించినది - సిరాజుద్దౌలాను (బెంగాల్ నవాబు)
- ఉత్తరసర్కారులను ఆంగ్లేయులు హస్తగతం చేసుకున్నది - సా.శ. 1765-68
- ఉత్తర సర్కారులు అనగా - కృష్ణా, తూగో, ప.గో., విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం, గుంటూరు.
- బ్రిటీష్ వారి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడినది - మైసూరు హైదరాలి, టిప్పుసుల్తాన్, మరాఠా-మహదీజిసింధియా, నవఫిజ్నలీసు
- బ్రిటీష్ వారి విజయాలకు సహకరించిన గవర్నర్ జనరల్‌లు - రాబర్ట్ క్లైవ్, వారెన్ హేస్టింగ్స్, వెల్లస్లీ
- 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభం అయినది - బారక్‌పూర్ (కలకత్తా), మార్చి 1857
- మీరట్ తిరుగుబాటు జరిగినది - 10-05-1857, మీరట్
- మీరట్ తిరుగుబాటుకు కారణం - సకాలంలో జీతాలు ఇవ్వకపోవటం, మిగతా సైనికులతో సమాన గౌరవం లేకపోవటం, రైఫిల్‌లో ఆవు పంది కొవ్వు పూసిన తూటాలు వాడడం.
- సిపాయిల తిరుగుబాటులో సిపాయిలు ఢిల్లీ చేరి ఎవరిని బంధవిముక్తుల్ని చేసారు? - బహదూర్‌షాను

**రాజులు - కట్టడాలు**

- కుతుబ్‌మినార్‌ను నిర్మించినది - మొదటి అంతస్తు కుతుబుద్దీన్ ఐబక్ (1199), మిగతా నాలుగు అంతస్తులు ఇల్టుట్‌మిష్ (1229)
- కుతుబ్ మినార్‌లోని అంతస్తులు - 5
- కుతుబ్‌మినార్‌లోని శాసనాలు - 2 వరుసలలో మొదటి అంతస్తుపై కలదు. (అరబ్బీ భాష)
- ఫా.శ. 8-13 శతాబ్దాల మధ్య కాలంలో దేవాలయాలు, మసీదులకు సమాధులు, భవంతులకు, దిగుడు బావులకు సాంకేతికతలను ఉపయోగించినవారు - ట్రాబీట్ లేదా కార్బెల్డ్
- ట్రాబీట్/ కార్బెల్డ్ సాంకేతికత పరిజ్ఞానం అనగా - రెండు నిలువు స్తంభాల పైన అడ్డంగా దూలాలనుండి పైకప్పు ద్వారాలు, కిటికీలు అమర్చుట.
- కార్బెల్డ్ సాంకేతిక పరిజ్ఞానానికి చక్కని ఉదాహరణ - ఖువ్వత్-అల్-ఇస్లాం మసీదు (ఢిల్లీ)
- కందరీయ మహాదేవ శివాలయంను నిర్మించినది - చందేలు రాజైన ధంగదేవుడు క్రీ.శ. 999
- కమాన్‌ల మీద బరువును మోపే విధానం, సొరంగాలకు, పై కప్పులకు, గుమ్మటం పై కప్పులకు ఉపయోగించే కట్టడం - ఆర్క్యుయేట్
- దేహ్లి-ఇ-కుహనా, హౌజ్-ఇ-సుల్తాన్ లేదా రాజుగారి జలాశయంను నిర్మించినది - ఇల్‌టుట్‌మిష్
- శ్రీలంక మీద దాడి చేసి సీ-1 అను రాజును ఓడించిన పాండ్యరాజు - శ్రీమార వల్లభుడు
- సేన-2 పాండ్య రాజధాని మధురపైకి దండెత్తుటకు కారణం - బుద్ధుని విగ్రహాన్ని తిరిగి తేవటానికి




- రాజేంద్రచోళుడు -1 నిర్మించిన శివాలయంలోని విగ్రహాలు -
  1. నిలబడిన సూర్యుని శిల్పం, చోళుక్యుల నుండి
  2. గణేష్, దుర్గాదేవి, నంది విగ్రహాలు - తూర్పు చాళుక్యుల నుండి
  3. భైరవుని విగ్రహం - కళింగరాజుల నుండి
  4. కాళీమాత విగ్రహం - బెంగాల్ పాల వంశీయుల నుండి
- మహ్మద్ గజనీ దోచుకున్న దేవాలయం - సోమనాధ దేవాలయం
- విజయనగర రాజులు తమిళనాడులో అభివృద్ధి చేసిన ఆలయాలు - శ్రీ విరూపాక్ష, రామచంద్ర, కృష్ణ, విఠలాలయాలు
- విజయనగర రాజుల శిల్ప సంప్రదాయాలకు ప్రతీకలు - పద్మమహల్, రాణుల స్నానవాటిక, మహానవమిదిబ్బ.
- తన స్వీయ చరిత్రలో ఉద్యానవనాల మీద గల మక్కువను తెలిపినది - బాబర్
- ఉద్యానవనాలు దీర్ఘచతురస్రాకారంలో కృత్రిమ కాలువల ద్వారా నాలుగు భాగాలుగా విభజించబడి చుట్టూ గోడలు ఉండాలని వర్ణించినది - బాబర్
- చార్‌బాగ్ అనగా- నాలుగు సమాన భాగాలుగా ఏర్పడిన ఉద్యానవనాలు
- అక్బర్ నిర్మించిన సమాధులు వీటిని పోలి ఉన్నాయి - తైమూరు కట్టడాలు
- హుమాయూన్ సమాధి కల ప్రాంతం - చార్‌బాగ్ మధ్యలో
- అష్టబిహిష్ట్ అనగా - 8 స్వర్గాలు, హుమాయూన్ సమాధి
- హుమాయూన్ సమాధిలోని గదులు - 8 గదులు చుట్టూ, మధ్యలో ఒక గది.
- షాజహాన్ నిర్మించిన భవనాలు - దివాన్-ఇ-ఖాస్, దివాన్-ఇ-ఆమ్.
- దివానీఖాస్, దివానీ ఇ ఆమ్ కు గల మరో పేరు - చిహిల్ సుతుర్, నలభై స్తంభాల విశాలమైన గది.
- రాజసింహాసనం కింద గల స్తంభం - కిబ్లా
- ఢిల్లీలోని ఎర్రకోటలో షాజహాన్ నిర్మించిన న్యాయస్థానంలో నిర్మించిన శాంతియుత జీవనాన్ని బోధించే శిల్పాలు - పిట్రాద్యూరా (శిల్పాలు), వేణువును వాయిస్తున్న ఆర్ఫియస్.
- తాజ్‌మహల్ గల ప్రాంతం - యమునా నదికి ఎదురుగా ఉన్న ఉద్యానవనంలో
- షాజహాన్ ఢిల్లీలో నిర్మించిన రాజభవనం గల ప్రాంతం - షాజహానాబాద్

**దైవసంబంధ భక్తి మార్గాలు :**


- శంకరాచార్యుల జన్మస్థానం - కేరళ
- శంకరాచార్య బోధనలు - అద్వైతమతం
- జీవాత్మ, పరమాత్మ ఒక్కటేనని అదే పరమ సత్యం అని ప్రవచించినది - శంకరాచార్య
- రామానుజుల మీద వీరి ప్రభావం ఉంది - ఆళ్వారుల ప్రభావం.
- రామానుజాచార్యులు బోధించినది - విశిష్టాద్వైతం
- వీరశైవమతంను ఆరంభించినది - బసవన్న
- వీరశైవ ఉద్యమం మొదలైన ప్రాంతం - కర్ణాటక
- బసవన్న సహచరులు - అల్లమ ప్రభువు, అక్క మహాదేవి
- మహారాష్ట్ర భక్త కవులలో ముఖ్యులు - జ్ఞానేశ్వర్, నామదేవ్, ఏకనాథ్, తుకారం, సక్కుబాయి, చోఖామేళుడు
- అంటరాని మహార్ కులస్తుడయిన మహారాష్ట్ర భక్తుడు - చోఖామేళుడు
- ఇతరుల బాధను అర్థం చేసుకునే వాళ్ళే వైష్ణవులు అన్నది - గుజరాదీ భక్తుడు నర్సీమెహతా
- మరాఠీలో అభంగ్‌లు రాసినది - సంత్ తుకారాం
- చోఖామేళుని కొడుకు - కర్మమేళుడు
- ముస్లీం పండితులు రూపొందించిన పవిత్ర న్యాయ సూత్రాలు - షరియత్
- మధ్య ఆసియా ప్రాంతంలో గొప్ప సూఫీలు - ఘజలీ, రూమీ, సాదీ
- ప్రపంచాన్ని వేరే విధంగా చూడటానికి హృదయానికి శిక్షణ ఇవ్వడానికి రూపొందించినవి - 1) జిక్ర్ (ఒక నామాన్ని గాని, సూత్రాన్ని గాని జపించడం), 2) సామ (పాడడం), 3) రక్స్ (నృత్యం చేయడం), 4) నీతికథలు 5) ప్రాణాయామం.
- సూఫీ గురువుల పరంపర - సిల్‌సిలా
- చిస్తీ పరంపరలోని ముఖ్యులు - ఖ్వాజా మొయినుద్దీన్ (అజ్మీర్), కుతుబుద్దీన్ భక్తియార్ (ఢిల్లీ), బాబాఫరీద్ (పంజాబ్), ఖ్వాజా మొయినుద్దీన్ జూలియా (ఢిల్లీ), బందనవాజ్, గిసుదరాజ్ (గుల్బర్గా)
- సూఫీ గురువులు సమావేశాలు జరిపే ధర్మశాలలు - ఖాన్ కాహ్‌లు
- సూఫీ సాదువుల సమాధాలు - దర్గా
- మహాభాగవతాన్ని తెనుగించినది - పోతన
- పోతన స్వస్థలం - బమ్మెర (వరంగల్)
- పోతన బిరుదు - సహజకవి
- పదకవిత పితామహునిగా ప్రసిద్ధి చెందినది - తాళ్ళపాక అన్నమాచార్య
- తాళ్ళపాక అన్నమాచార్య ఈ ప్రాంతానికి చెందినవాడు - ఆంధ్రప్రదేశ్
- అన్నమయ్య తన జీవితాన్ని దేనికి అంకితం చేసాడు - తిరుపతి వెంకటేశ్వరుని కీర్తనలు పాడుటకు/రాయడానికి
- అన్నమయ్య రాసిన వెంకటేశ్వర కీర్తనలు - 32,000 కీర్తనలు (అన్నమాచార్య చరిత్రము)
- బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే, ఏ కులజుడనైననేమి ఎవ్వడైననేమి వంటి సంకీర్తనలు రాసినది - అన్నమయ్య
- భగవద్గీత, భాగవత, పురాణాల ఆధారంగా భక్తి యోగాన్ని ప్రవచించినది - చైతన్య మహాప్రభు
- చైతన్యమహాప్రభు ఏ ప్రాంతానికి చెందిన వాడు - ప్రస్తుత బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్
- చైతన్యమహాప్రభు ప్రచారంలోకి తెచ్చిన అంశాలు - భజనలు చేయడం, భక్తితో నాట్యం చేయడం, హరేకృష్ణ మంత్రాన్ని ప్రచారం చేసాడు.
- కంచర్ల గోపన్న ఈ పేరుతో ప్రసిద్ధి గాంచెను - భక్త రామదాసు
- వాగ్గేయకారుడు అనగా - స్వయంగా రచించి గానం చేసే వ్యక్తులు
- రామదాసు రచనలు - రామదాసు కీర్తనలు, దాశరథి శతకం
- రామదాసు రామునికి అంకితమిచ్చిన పద్యాలు -108
- తులసీదాస్ రచించిన కావ్యం - రామచరితమానస్ (అవధ్)
- అవధ్‌భాష వాడుకలో ఉన్న ప్రాంతం - తూర్పు ఉత్తరప్రదేశ్
- విష్ణుభక్తుని ఉద్బాటిస్తూ అస్సామీ భాషలో కావ్యాలు, నాటకాలు రాసినది - శంకరదేవుడు
- జపధ్యానల కోసం మందిరాలను ఏర్పాటు చేసినది - ఘామ్‌ఫుర్
- మీరాబాయి ఇతని శిష్యురాలు - రవిదాసుకు
- మీరాబాయి ఇతని కోడలు - మేవారు రాజకుటుంబం వారి కోడలు

దుర్శెట్టి రాజశేఖర్, MA BEd
Sr. ఫాకల్టీ
కొమురం భీమ్ స్టడీ సర్కిల్, ఆసిఫాబాద్.



# DSC/TET తెలుగు సాహిత్యం నమూనా ప్రశ్నలు

1. ఋషివంటి నన్నయ "రెండవ వాల్మీకి" అని పేర్కొన్నవారు?
   ఎ. తిక్కన  బి. ఎఱ్ఱన
   సి. విశ్వనాథ  డి. శ్రీనాథుడు
2. "వ్యాసభారతం" ఏ ప్రక్రియకు చెందినది?
   ఎ. పురాణ ప్రక్రియ  బి. ఇతిహాస ప్రక్రియ
   సి. ప్రబంధ ప్రక్రియ  డి. రామాయణ ప్రక్రియ
3. తెలుగులో మొదటి పురాణం ఏది?
   ఎ. బసవపురాణం  బి. మార్కండేయ పురాణం
   సి. స్కంద పురాణం  డి. ఏదీకాదు
4. "పురాణం పంచలక్షణమ్" అన్నదెవరు?
   ఎ. భామహుడు  బి. ధనుంజయుడు
   సి. ఆనందవర్ధనుడు  డి. అమర సింహుడు
5. ప్రబంధ కవుల్లో అందరికంటే అత్యధికంగా శబ్దాలంకారాలు చేసినవాడు?
   ఎ. భట్టుమూర్తి  బి. అల్లసాని పెద్దన
   సి. తెనాలి రామకృష్ణుడు
   డి. ధూర్జటి
6. 'ఆంధ్రప్రబంధయుగం అలంకార ప్రస్థాన ప్రయోగం' అనే అంశంపై పరిశోధన చేసినవారు?
   ఎ. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ
   బి. అట్లా వెంకటరామిరెడ్డి
   సి. పింగళి  డి. శ్రీనాథుడు
7. మొట్టమొదటి నవలా రచయిత్రి ఎవరు?
   ఎ. శ్రీదేవి
   బి. ముప్పాళ్ల రంగనాయకమ్మ
   సి. జయంతి సూరమ్మ  డి. ఓల్గా
8. ఉప్పల లక్ష్మణరావు గారు రచించిన "తొలిరాజకీయ నవల" ఏది?
   ఎ. వాడే – వీడు  బి. అతడు – ఆమె
   సి. ప్రజల మనిషి  డి. రాజశేఖర చరిత్ర
9. "కథానిక స్వరూప స్వభావాలు" రచయిత?
   ఎ. పోరంకి దక్షిణమూర్తి
   బి. కోడూరి శ్రీరామమూర్తి
   సి. చింతాదీక్షితులు  డి. గురజాడ
10. "కథానిక" ప్రస్తావన ఉన్న ప్రాచీన గ్రంథం?
   ఎ. భాగవతం  బి. సూతపురాణం
   సి. స్కాంద పురాణం  డి. అగ్ని పురాణం
11. విమర్శ, హేళన, వ్యంగ్యం ద్వారా ఒక వ్యక్తిగాని, వ్యవస్థగాని విమర్శ చేయుట ఏ ప్రక్రియ?
   ఎ. పీఠిక  బి. జీవిత చరిత్ర
   సి. గల్పిక  డి. కథానిక
12. నిత్యం జరుగుతూ ఉన్న సంఘటనలపై పత్రికలలో సంపాదకులు, వ్యాసకర్తలు చేసే వాటిని ఈ క్రింది వానిలో ఏమని పిలుస్తారు?
   ఎ. సంపాదకీయం  బి. విమర్శ వ్యాసం
   సి. ఇతిహాస కవిత  డి. వార్తా వ్యాఖ్య
13. 1910లో "వ్యాస చంద్రిక" రాసిన రచయిత?
   ఎ. గిడుగు  బి. గురజాడ
   సి. కందుకూరి  డి. పానుగంటి
14. "కవి జీవితములు" అనే ప్రసిద్ధ స్వీయ చరిత్ర కర్త?
   ఎ. గురజాడ శ్రీ రాంమూర్తి
   బి. గురజాడ అప్పారావు
   సి. రాళ్ళపల్లి  డి. కందుకూరి




15. "బతుకు పుస్తకం" అనే ప్రసిద్ధ స్వీయ చరిత్ర కర్త?
   ఎ. తిరుమల రామచంద్ర
   బి. రావి నారాయణ రెడ్డి  సి. శ్రీపాద
   డి. ఉప్పల లక్ష్మణరావు
16. తెలుగులో తొలి నాటకము "మంజరీ మధు కరీయం" ను కోరాడ రామచంద్ర శాస్త్రి రచించిరి. ఈ నాటకం ఎన్ని అంకాల గల రూపకము?
   ఎ. నాలుగు  బి. ఐదు
   సి. ఆరు  డి. ఏడు
17. "కృష్ణశాస్త్రి కవులకే కవి" అన్న వారు?
   ఎ. విశ్వనాథ  బి. జాషువా
   సి. శ్రీశ్రీ  డి. రాయప్రోలు
18. "తెలుగుదేశపు సుబ్రమణ్య భారతి"గా పేరొందిన వారు?
   ఎ. వేమన  బి. అడవి బాపిరాజు
   సి. మధునాపంతుల  డి. గరిమెళ్ళ సత్యనారాయణ
19. దిగంబర కవులలో "నిఖిలేశ్వర్" నామకరణం కలిగిన కవి?
   ఎ. యాదవ రెడ్డి  బి. హృషికేశరావు
   సి. బద్దంభాస్కర రెడ్డి  డి. వీరరాఘవా చార్యులు
20. "మాకొద్ది నల్ల దొరతనము" అనే గీతం రచించిన వారు?
   ఎ. గరిమెళ్ళ సత్యనారాయణ  బి. కుసుమ ధర్మన్న
   సి. బసవరాజు అప్పారావు  డి. జాషువా
21. 1955లో జరిగిన అభ్యుదయ రచయితల సభకు శ్రీశ్రీ అధ్యక్షుడిగా ఉన్నాడు. ఇది ఎన్నవ సభ?
   ఎ. మూడు  బి. నాలుగు
   సి. ఐదు  డి. ఆరు
22. నక్సలైట్ ఉద్యమాన్ని పశ్చిమ బెంగాల్‌లో "నక్సల్‌బరి" జిల్లాలో ఎవరు ఆరంభించారు?
   ఎ. మున్సీ ప్రేమ్ చంద్
   బి. చారుమజుందార్  సి. సుబ్బారావు ప్రాణిగ్రాహి
   డి. నగ్నముని
23. "జట్కా వాలా" రచయిత?
   ఎ. శ్రీ శ్రీ  బి. వెంకటాపు సత్యం
   సి. పాణి గ్రాహి  డి. ఆరుద్ర
24. "నరుడో భాస్కరుడో" అన్న ప్రసిద్ధ గేయరచయిత?
   ఎ. చెరబండరాజు  బి. శివ సాగర్
   సి. కె.శివారెడ్డి  డి. వరవరరావు
25. "ఎముకల కేకలు" రచయిత ఎవరు?
   ఎ. కె.శివారెడ్డి  బి. భైరవయ్యా
   సి. నిఖిలేశ్వర్  డి. జ్వాలా ముఖి
26. తెలుగులో తొలి లక్షణ గ్రంథం?
   ఎ. అప్పకవీయం
   బి. ఆంధ్రశబ్ద చింతామణి
   సి. బాలవ్యాకరణం  డి. కవిజనాశ్రయం
27. విభక్తులతో వ్రాయబడే కావ్యభేదం?
   ఎ. విభక్తి కావ్యం  బి. ఉదాహరణ
   సి. ఔప విభక్తులు  డి. ఆచ్ఛికం
28. సంస్కృత, ప్రాకృత సమాలకు సమానమైన భాషను ఏమంటారు?
   ఎ. తత్సవం  బి. దేశ్యం
   సి. తద్భవం  డి. అన్యదేశ్యం
29. "విద్యుత్‌లా ఊహించగల మనకు మద్యంలా పారే పాత ఛంధస్సు పనికిరాదు" అన్నది ఎవరు?
   ఎ. గురజాడ  బి. ఆరుద్ర
   సి. దాశరథి  డి. తిరుపతి వేంకట కవులు
30. "దేశము పట్టనంతటి మహాకవి" ఎవరు?
   ఎ. శ్రీ నాథుడు  బి. నన్నయ
   సి. విశ్వనాథ  డి. అల్లసాని పెద్దన
31. ఒక భాషావ్యవహర్త వస్తువు గాని, ఒక భావాన్ని గాని సూచించడానికి తగిన పదం ఆ భాషలో లేనప్పుడు, దానికి దగ్గర సన్నిహిత గల పదాన్ని తీసుకొనే పదాన్ని ఏమంటారు?
   ఎ. దేశ్యం  బి. అన్యదేశ్యం
   సి. తద్భవం  డి. తత్సవం
32. "నేనింకా నిషిద్ధ మానవుణ్ణే, నాది బహిష్కృత శ్వాస" అన్నది?
   ఎ. జాషువా  బి. సతీష్ చందర్
   సి. కొలకనూరి ఇనాక్  డి. ఎండ్లూరి సుధాకర్
33. ఈ క్రింది వానిలో ఎవరు "అనుభూతి కవులు" కాని వారు?
   ఎ. ఇంద్రకంటి శ్రీకాంత శర్మ
   బి. ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి
   సి. ఇస్మాయిల్  డి. మో

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.సి | 2.బి | 3.బి | 4.డి | 5.ఎ | 6.బి |
| 7.సి | 8.బి | 9.ఎ | 10.డి | 11.సి | 12.డి |
| 13.బి | 14.ఎ | 15.డి | 16.ఎ | 17.సి | 18.డి |
| 19.ఎ | 20.బి | 21.సి | 22.బి | 23.ఎ | 24.బి |
| 25.బి | 26.డి | 27.బి | 28.ఎ | 29.సి | 30.సి |
| 31.బి | 32.డి | 33.బి | | | |

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

(గతవారం తరువాయి)

5. కోడ్ భాషలో CARROM ను BZQQNL గా కోడ్ చేస్తే HOUSE ను ఎలా కోడ్ చేస్తారు?
   ఎ. IPVTF  బి. GNTRD
   సి. INVRF  డి. GPTD
   జవాబు ః ఈ సిరీస్‌లో CARROM కోడ్ చేయగా ప్రతి లెటర్‌కి ముందున్న లెటర్ వస్తుంది.
   C before letter - B
   A before letter - Z
   R before letter - Q
   R before letter - Q
   O before letter - N
   M before letter - L
   Now, CARROM is coded as BZQQNL. Similarly, HOUSE Can be coded as
   H before letter - G
   O before letter - N
   U before letter - T
   S before letter - R
   E before letter - D.
   Now, House can be coded as GNTRD.
6. If the word CENTRAL is coded as LARTNEC. Then, code word for SEMINAR is?
   a. RINAMES  b. RANMIES
   c. RAMNIES  d. RANIMES
   Note : The letter in the word are wrtten in reverse order.
   Now, the code for CENTRAL is LARTNEC.
   Similarly, SEMINAR reverse code is "RANIMES"
   కోడింగ్ – డీ కోడింగ్ విధానములో ABCD అక్షరాలకు సంఖ్యలను ఇచ్చి కోడింగ్ చేయాలంటే మొదట ఇచ్చిన ఆల్ఫాబెట్ లెటర్స్‌ను విడిగా రాయాలి. వాటికి ఇచ్చిన సంఖ్యలను రాయాలి. వాటినుండి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయాలి. ఇందులో జాగ్రత్తగా కోడింగ్ చేయాలి. పోటీ పరీక్షలలో ఇలాంటి మోడల్స్ ఎప్పుడూ అడుగుతూ ఉంటారు.
7. MISTAKE అనగా 9765412 మరియు NAKED అనగా 84123 అయితే క్రింద ఇచ్చిన పదాలకు డీకోడింగ్ రాయండి.

ఉదా. ః 1. Find out the Decoding numbers of DISTANT.
   ఎ. 3765485  బి. 4798165
   సి. 3697185  డి. 4768296
   జవాబు ః Given Data
   M -- 9
   I -- 7
   S -- 6
   T -- 5
   A -- 4
   K -- 1
   E -- 2 మరియు
   N -- 8
   A -- 4
   K -- 1
   E -- 2
   D -- 3 అయితే
   D -- 3
   I -- 7
   S -- 6
   T -- 5
   A -- 4
   N -- 8
   T -- 5
   Now, DISTANT can be decoded as 3765485.

ఉదాః 2) Find out the Decoding Number of NEMISES.
   ఎ. 7598656  బి. 8297656
   సి. 8297626  డి. 7689565
   జవాబు ః Given Data is
   M -- 9  I -- 7
   S -- 6  T -- 5
   A -- 4  K -- 1
   E -- 2 మరియు
   N -- 8  A -- 4
   K -- 1  E -- 2
   D -- 3
   Now, DECODING word is
   N -- 8  E -- 2
   M -- 9  I -- 7
   S -- 6
   E -- 2
   S -- 6
   Now, NEMISES can be coded as in number of 8297626.


Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli




# APPSC, TSPSC
## గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




**భారత రాజ్యాంగ మాతృమూర్తులు.....**

**భారత రాజ్యాంగం...భారతీయత అంతరాత్మ! స్వేచ్ఛకు పట్టం కట్టింది.సమానత్వానికి సమున్నత పీఠం వేసింది. సౌభ్రాతృత్వానికి బ్రహ్మారథం పట్టింది. 389 సభ్యుల ఆలోచనల సమాహారంగా.. ప్రాణంపోసుకుంది. అందులో పదిహేనుమంది మహిళలామణులు. ఆ స్వరాలు ప్రశ్నించాయి, పట్టుబట్టాయి. మెప్పించాయి, ఒప్పించాయి. మన రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెల 18 రోజుల సమయం పట్టింది. 60 దేశాల రాజ్యాంగాలను రాజ్యాంగ పరిస్థితి పరిశీలించి. 64లక్షల ఖర్చుతో భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. 75వభారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగరచనలో మహిళల పాత్రను స్మరించుకుందాం...**

**కమలా చౌదరి:-**

కమలా చౌదరి లక్నోలో జన్మించారు. ఆడపిల్లల చదువు విషయంలో కుటుంబ కట్టుబాట్లను అధిగమించి హిందీ సాహిత్యంలో రత్న, ప్రభాకర్ పరీక్షలు పాసయ్యారు. భారత స్త్రీలు నిత్య జీవితంలో ఎదుర్కొనే అంశాలపై అనేక రచనలు చేశారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేశారు. యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఖాదీ, కుటీర పరిశ్రమల స్థాపన దిశగా దృష్టి సారించారు కమల. శాసనోల్లంఘనలో పాల్గొన్నారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లారు. 1946లో యునైటెడ్ ప్రావిన్సెస్ (ఉత్తరప్రదేశ్) నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1947 1952 మధ్య కాలంలో ప్రొవిజనల్ పార్లమెంట్‌లో సభ్యురాలిగా ఉన్నారు. 1962లో ఉత్తరప్రదేశ్‌లోని హాపుర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆంఖే ఖులీ, సూరియా, స్వప్న, సాధనా కా ఉన్మాద్, ఉన్మాద్, పిక్‌నిక్, యాత్ర తదితరాలు కమలా చౌదరి ప్రసిద్ధ రచనలు.

**మాలతీ చౌదరి:-**

కలకత్తాలో జన్మించారు. పదహారో ఏట బ్రిటిష్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని విద్యాసంస్థలలో చేరడానికి నిరాకరించారు. శాంతినికేతన్‌లో చేరారు. గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ ప్రభావం మాలతి మీద అపారం. అణగారిన వర్గాలకు సేవ చేయడానికి ఒరిస్సాకు చేరుకున్నారు. స్వతహాగా ఆమె మార్క్సిస్ట్. స్వాతంత్ర్య పోరాటంలో పలుమార్లు జైలుశిక్ష అనుభవించారు. భర్త నబకృష్ణ చౌదరితో కలిసి కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఒరిస్సా శాఖను నిర్వహించారు. 1934లో గాంధీజీ ఒరిస్సా పాదయాత్రలో భాగ మయ్యారు. జమీందారులు, వడ్డీ వ్యాపారుల పీడనకు వ్యతిరేకంగా రైతుల తరఫున కృషక్ ఆందోళన్‌కు నాయకత్వం చేపట్టారు. ఒరిస్సా రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. జమీందారీ వ్యవస్థ రద్దు కోసం కృషి చేశారు. ఒరిస్సా నుంచి కాంగ్రెస్ తరఫున మాలతీ చౌదరి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అయితే అదే ఏడాది తన రాజ్యాంగ సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

**సుచేతా కృపలానీ:-**

భారతదేశంలో తొలి మహిళా ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారు సుచేతా కృపలానీ. తను హర్యానాలోని అంబాలాలో జన్మించారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ చరిత్ర బోధించారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య జేబీ కృపలానీని పెళ్లి చేసుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఒక ఏడాదిపాటు నిర్బంధానికి గురయ్యారు. యునైటెడ్ ప్రావిన్సెస్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. జాతీయ పతాకం కోసం నియమించిన సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. ఈ సంఘమే రాజ్యాంగ సభకు మొదటగా జాతీయ పతాకాన్ని నిర్ణయించి, ప్రదర్శించింది. దేశ విభజన సమయంలో బెంగాల్‌లో అల్లర్లు జరిగినప్పుడు గాంధీజీ వెంట అక్కడికి వెళ్లారు సుచేత. దేశ విభజనలో నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించడానికి కృషిచేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 'సుచేత-ఎన్ అన్ ఫినిష్డ్ ఆటోబయోగ్రఫీ' ఆమె ఆత్మకథ.



**లీలా రాయ్:-**

స్ఫూర్తిదాయక మహిళ.. లీలా రాయ్. అస్సాంలోని గోల్పాడాలో జన్మించారామె. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీయే చేసిన తొలి మహిళతనే. లీల చొరవతోనే ఢాకా యూనివర్సిటీలో మహిళలకు సాయంకాలం తరగతులు ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఇతర సామాజిక, రాజకీయ పోరాటాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రేరేపించారు. మహిళల కోసం ప్రత్యేక విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారు. 1923లో దీపాలీ సంఘం స్థాపించారు. ఇందులో మహిళలకు నాయకత్వ నైపుణ్యాలు బోధించారు, శారీరక దృఢత్వ శిక్షణ ఇప్పించారు. మహిళలు ఖద్దరు వడకడానికే పరిమితం కాకుండా ఉద్యమంతో మరింతగా మమేకం కావాలని కోరుకున్నారు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కార్యవర్గంలో సభ్యురాలయ్యారు. బెంగాల్ శాసన సభ నుంచి లీలా రాయ్ రాజ్యాంగసభకు ఎన్నికయ్యారు. అయితే, దేశ విభజనకు నిరసనగా తన సభ్యత్వానికి రాజీనామా చేశారామె.

**దుర్గాబాయి దేశ్‌ముఖ్:-**

స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు అనగానే.. తెలుగువారికి వెంటనే గుర్తుకొచ్చే పేరు దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్ర మహిళా సభ స్థాపకురాలిగా ప్రసిద్ధి చెందిన గుమ్మడిదల దుర్గాబాయి రాజమండ్రిలో జన్మించారు. పన్నెండో ఏట నుంచే స్వాతంత్ర్య పోరాటంలో భాగమయ్యారు. పద్నాలుగో ఏట కాకినాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల్లో వలంటీర్‌గా చురుగ్గా పనిచేశారు. 1930లో మద్రాసులో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఫలితంగా, బ్రిటిష్ ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసింది. జైలులో ఉన్నప్పుడే ఇంగ్లిష్ మీద పట్టు సాధించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా అందుకున్నారు. కొన్నాళ్లు అక్కడే ప్రాక్టీస్ చేశారు. తెలుగు యువతులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. 'ఆంధ్ర మహిళ' అనే పత్రికను కూడా నడిపారు. 1946లో మద్రాసు ప్రావిన్స్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. జాతీయ భాష, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, మానవ అక్రమ రవాణా మొదలైన విషయాల్లో రాజ్యాంగ సభ చర్చల్లో తనదైన ముద్రవేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్, నేషనల్ కౌన్సిల్ ఫర్ వుమెన్స్ ఎడ్యుకేషన్, ప్లానింగ్ కమిషన్ మొదలైన కీలకమైన సంఘాల్లో సభ్యురాలిగా ఉన్నారు.

**హంసా జీవరాజ్ మెహతా:-**

1947 ఆగస్టు 15.. పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన సమావేశంలో రాజ్యాంగ సభకు జాతీయ పతాకాన్ని అందించిన వ్యక్తిగా హంసా జీవరాజ్ మెహతా చరిత్రలో నిలిచిపోయారు. హంస గుజరాత్‌లో జన్మించారు. బరోడా కాలేజీలో తత్వశాస్త్రం అభ్యసించారు. ఇంగ్లండ్‌లో జర్నలిజం, సోషియాలజీ చదివారు. సరోజినీ నాయుడు స్వయంగా హంసా మెహతాను మహాత్మా గాంధీకి పరిచయం చేశారు 1937లో బొంబాయి శాసన మండలికి ఎన్నిక కావడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాన్ని కాదని, జనరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం హంస ఆత్మవిశ్వాసాన్ని చాటుతుంది. ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షురాలిగానూ బాధ్యతలు స్వీకరించారు. సమానత్వం, పురుషులతో సమాన హక్కులు డిమాండ్ చేశారు. బొంబాయిలోని ఎస్ఎన్‌డీటీ మహిళా విశ్వ విద్యాలయానికి తొలి మహిళా ఉపకులపతిగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బొంబాయి నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. మహిళల హక్కులు, ఉమ్మడి పౌర స్మృతి, రిజర్వేషన్లు తదితర అంశాలపై రాజ్యాంగ సభలో చర్చించారు.



**నరేష్ జాటోత్ .**
**రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**
**రామన్నపేట.**

# క్విజ్
## భారతదేశం: అభివృద్ధి సాధనంలో నడిచే దేశం

1. భారతదేశం అధికారికంగా రిపబ్లిక్‌గా ఏ సంవత్సరంలో అవతరించింది?
   ఎ) 1945 బి) 1947
   సి) 1950 డి) 1952

**2. "సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా" అని పిలువబడే భారతదేశంలో అతిపెద్ద IT హబ్ ఏది?**
   ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
   సి) చెన్నై డి) పూణే

**3. భారతదేశం అంగారక గ్రహంపైకి తన మొదటి మిషన్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించింది?**
   ఎ) 2012 బి) 2014
   సి) 2015 డి) 2016

**4. భారతదేశంలో అత్యధిక అక్షరాస్యత రేటు ఉన్న రాష్ట్రం ఏది?**
   ఎ) కేరళ బి) తమిళనాడు
   సి) మహారాష్ట్ర డి) పంజాబ్

**5. "భారతదేశ ఆర్థిక రాజధాని" అని ఏ భారతీయ నగరాన్ని పిలుస్తారు?**
   ఎ) ముంబై బి) ఢిల్లీ
   సి) కోల్‌కతా డి) చెన్నై

**6. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు ఎవరు?**
   ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) సి.వి. రామన్
   సి) హర్ గోవింద్ ఖోరానా డి) మదర్ థెరిసా

**7. 2023 నాటికి భారతదేశ GDP ప్రపంచంలో ఏ స్థానంలో ఉంది?**
   ఎ) 3వ బి) 5వ
   సి) 7వ డి) 10వ

**8. భారతదేశంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన వనరు ఏది?**
   ఎ) పవన శక్తి బి) సౌర శక్తి
   సి) జలవిద్యుత్ శక్తి డి) బయోమాస్

**9. భారతదేశపు మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పేరు ఏమిటి?**
   ఎ) ముంబై-అహ్మదాబాద్ కారిడార్
   బి) ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్
   సి) చెన్నై-బెంగళూరు బుల్లెట్ లైన్
   డి) వారణాసి-లక్నో బుల్లెట్ లింక్

**10. చంద్రునిపైకి చంద్రయాన్-2 మిషన్‌ను ప్రారంభించిన భారతీయ సంస్థ ఏది?**
   ఎ) డి ఆర్ డి ఓ (DRDO) బి) ఇస్రో (ISRO)
   సి) ISI డి) బార్క్( BARC)

**11. 2009లో రిబోసోమ్స్ యొక్క అణు నిర్మాణం పై చేసిన పరిశోధనలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
   ఎ) వెంకటరమణ రామకృష్ణన్
   బి) హర్ గోబింద్ ఖోరానా
   సి) C. N. R. రావు డి) జగదీశ్ చంద్ర బోస్

(సవరణ: 9 ఏప్రిల్ 2025 క్విజ్‌లోని 18వ ప్రశ్నలో 2009లో **రసాయన శాస్త్రంలో** నోబెల్ బహుమతి బదులు శాంతికి నోబెల్ బహుమతి గా ప్రచురితమైంది. అందువల్ల దీనిని సరిచేసి ఇచ్చాము)

**సమాధానాలు :**

1.సి) 1950
2.ఎ) బెంగళూరు
3.బి) 2014
4.ఎ) కేరళ
5.ఎ) ముంబై
6.ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్
7.బి) 5వ
8.బి) సౌర శక్తి
9.ఎ) ముంబై-అహ్మదాబాద్ కారిడార్
10. బి) ఇస్రో
11. ఎ) వెంకటరమణ రామకృష్ణన్



**మండా వెంకట అప్పారావు**
**హైదరాబాద్**

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




**1. అనువంశికతకు సంబంధించిన ప్రయోగాలు ఏ శతాబ్దంలో ప్రారంభం అయ్యాయి?**
1. 17వ శతాబ్దం 2. 18వ శతాబ్దం
3. 19వ శతాబ్దం 4. 20వ శతాబ్దం

**2. మెండల్ తన పరిశోధనల కొరకు బఠాని మొక్కలో ఎంచుకోని లక్షణం?**
1. పుష్పం రంగు 2. కాండం పరిమాణం
3. పుష్పం ఉండే స్థానం 4. కాయ ఆకారం

**3. బఠానీ మొక్కలో ఉండే విటమిన్స్**
1. ఎ,డి,ఇ,కె మరియు బి కాంప్లెక్స్
2. ఎ,సి,ఇ, కె మరియు బి కాంప్లెక్స్
3. ఎ, ఇ, కె మరియు బి కాంప్లెక్స్
4. ఎ,సి,కె మరియు బి కాంప్లెక్స్

**4. మెండల్ ఏకసంకరణ ప్రయోగంలో దృశ్యరూప నిష్పత్తి?**
1. 9:3:3:1 2. 1:2:1
3. 2:1 4. 3:1

**5. మెండల్ ఏకసంకరణ ప్రయోగంలో ఎఫ్2 తరంలో ఏర్పడే సమయుగ్మజ, విషయుగ్మజ మొక్కలు శాతం వరుసగా?**
1. 25:25 2. 50:50 3. 25:75 4. 75:25

**6. మెండల్ ఏకసంకరణ ప్రయోగంలో జన్యురూప నిష్పత్తి?**
1. 9:3:3:1 2. 1:2:1
3. 2:1 4. 3:1

**7. వైరస్‌లలో జన్యు పదార్థంగా వ్యవహరించునది?**
1. ఆర్ఎన్ఎ 2. డిఎన్ఎ
3. 1 & 2 4. నో జెనెటిక్ మెటీరియల్

**8. డిఎన్ఎ వేటితో నిర్మితమై ఉంటుంది?**
1. నత్రజని కారకాలు ఫాస్ఫేట్
2. నత్రజని క్షారాలు, చక్కెర
3. నత్రజని క్షారాలు, చక్కెర, సల్ఫేట్
4. నత్రజని క్షారాలు, చక్కెర, ఫాస్ఫేట్

**9. డిఎన్ఎ ఆవిష్కరణలో వాట్సన్, క్రిక్‌లతో కలసి పనిచేసిన వారు**
1. ఫ్రాంక్లిన్ మరియు మోర్గాన్
2. ఫ్రాంక్లిన్ మరియు సట్టన్
3. మోరిస్ విల్కిన్స్ మరియు ఫ్రాంక్లిన్
4. మోరిస్ విల్కిన్స్ మరియు మోర్గన్


**10. జనాభాలో వైవిధ్యాలకు కారణం**
ఎ. ఉత్పరివర్తనాలు బి. డిఎన్ఎ అనువాదం
సి. అలైంగిక ప్రత్యుత్పత్తి డి. లైంగిక ప్రత్యుత్పత్తి
ఇ. ప్రకృతిలో జరిగే మార్పులు లేదా తప్పులు
1. ఎ,బి,సి 2. ఎ,సి,డి
3. ఎ,బి,సి,డి 4. ఎ,బి,డి,ఇ

**11. క్రింది వానిలో విత్తనాలను ఆహారంగా తీసుకునే ఫించ్ పక్షి**
1. లార్జ్‌గ్రాండ్ పించ్ 2. కాక్టస్ గ్రౌండ్ పించ్
3. వెజిటేరియన్ పించ్ 4. వుడ్ పెకర్ పించ్

**12. డిఎన్ఎలో ఉండు నత్రజని క్షారాలు?**
1. అడినైన్, గ్వానైన్, థయామిన్, సైటోక్రైన్
2. అడినైన్, గ్వానిన్, థయామిన్, సైటోసిన్
3. అడినైన్, గ్వానిన్, థైమిన్, సైటోసిన్
4. అడినైన్, గ్వానైన్, థైమిన్, సైటోక్రైన్

**13. సరైన వాటితో జతపరుచుము**
1. ఆర్జిత గుణాల అనువంశికతను ఎ. డబ్ల్యు.సట్టన్.టి.హెచ్. మోర్గన్
నిరూపించుటకు ఎలుకలపై ప్రయోగాలు చేసిన వారు
2. ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ బి. ఆగస్టన్ వీస్‌మాన్
3. లైంగిక క్రోమోజోమ్‌లు సి. మాల్తస్
4. మాన్ ఎస్సే అనేది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్ డి. చార్లెస్ లైల్
1. బి,ఎ,డి,సి 2. బి,డి,ఎ,సి
3. బి,సి,ఎ,డి 4. ఎ,బి,సి,డి

## అనువంశికత - తరతరాలలో వైవిధ్యాలు




**14. మెండల్ ద్విసంహరణ ప్రయోగంలో జన్యురూప ఉత్పత్తి**
1. 1:2:2:2:4:1:2:2
2. 1:2:2:4:1:2:2:2
3. 1:2:2:4:2:1:1:1
4. 1:2:1:4:2:2:2:1:1

**15. కార్బన్ డేటింగ్ పద్ధతిలో ఉపయోగించే మూలకాలు?**
1. కార్బన్, యురేనియం, కాల్షియం
2. కార్బన్, యురేనియం, సోడియం
3. కార్బన్, యురేనియం, స్కాండియం
4. కార్బన్, యురేనియం, పొటాషియం

**16. క్రియాస్వామ్య అవయవాలకు ఉదాహరణ ?**
1. చిరుతలోని కాళ్ళు, చుంచుఎలుకల్లో కాళ్ళు
2. తిమింగలంలో వాజాలు, మానవుల్లోని చేతులు
3. పక్షుల రెక్కలు, గబ్బిలాల్లో రెక్కలు
4. తిమింగలంలో వాజాలు, గబ్బిలంలో రెక్కలు.

**17. ఆర్కియోప్టెరిక్స్ అను శిలాజం ఎవరికి ప్రధాన సేతువులుగా పేర్కొంటారు?**
1. పక్షులు, క్షీరదాలూ
2. ఉభయచరాలు, పక్షులు
3. సరీసృపాలు, పక్షులు
4. సరీసృపాలు, క్షీరదాలు

**18. తొలి ఆధునిక మానవుడు?**
1. హెూమోసేపియన్స్
2. హెూమోసేపియన్స్ నియాండర్తలెన్సిస్
3. హెమో ఎరెక్టస్ 4. క్రోమాగ్నస్

**19. ప్రస్తుత మానవుల కాలం?**
1. 10000–15000 సం.లు
2. 15,000–10,000 సం.లు
3. 1,00,000 – –5,000 సం.లు
4. 15,000 – 1,00,000 సం.లు.

**20. అవశేష అవయవాలు అనగా?**
1. శరీరంలో పూర్తిగా క్షీణించిన అవయవాలు
2. శరీరంలో నిరుపయోగంగా ఉన్న అవయవాలు
3. 1 & 2
4. శరీర క్రియలకు ఆటంకం కలిగించే అవయవాలు

**21. ఆర్కిమోప్టెరిక్స్ శిలాజం వలన తెలియునది?**
1. సరీసృపాలు నుండి పక్షులు ఉద్భవించాయి
2. పక్షుల నుండి సరీసృపాలు ఉద్భవించాయి.
3. ఆర్కిమోప్టెరిస్ అను జీవి నుండి పక్షులు, సరీసృపాలు ఉద్భవించాయి.
4. పక్షుల నుండి సరీసృపాలు, క్షీరదాలు ఉద్భవించాయి.

**22. డిఎన్ఎ అనగా?**
1. డి ఆక్సీ రైబో న్యూక్లిక్ ఆసిడ్
2. డియోరిబో న్యూక్లియస్ ఆసిడ్
3. డెక్స్ రోస్ న్యూట్రాన్ ఆసిడ్
4. డి ఆక్సీ నైట్రో ఆసిడ్

**23. కీటకాలను ఆహారంగా తీసుకునే పించ్ పక్షి**
1. లార్జ్ గ్రౌండ్ పించ్ 2. కాక్టస్ గ్రౌండ్ పించ్
3. వెజిటేరియన్ పించ్ 4. వుడ్ పెకర్ పించ్

**24. ఆర్ఎన్ఎ అనగా?**
1. రైబో న్యూక్లిక్ ఆసిడ్
2. రిక్సో న్యూక్లిక్ ఆసిడ్
3. రైబోస్‌న్యూక్లిక్ ఆసిడ్
4. రైజోబియమ్ న్యూక్లిక్ ఆసిడ్

**25. మెండల్ తన ప్రయోగాల్లో ఎంచుకున్న బఠాని మొక్కల లక్షణాలలో బహిర్గత లక్షణాలను గుర్తించుము?**
ఎ. తెల్లని పుష్పాలు బి. ఆకుపచ్చ కాయరంగు
సి. ముడతలు గల విత్తనాలు
డి. గ్రీవస్థ పుష్పాలు
1. ఎ,బి 2. ఎ,డి 3. బి,డి 4. సి,డి

**26. డార్విన్, ఎ.ఆర్.వాలిస్ కలిసి ఏ పత్రికలో ప్రకృతివరణం గురించి ఒక వ్యాసాన్ని ప్రచురించారు?**
1. జర్నల్ ఆఫ్ రాయల్ సొసైటీ
2. జర్నల్ ఆఫ్ లండన్ సొసైటీ
3. జర్నల్ ఆఫ్ లిన్నేయస్ సొసైటీ
4. జర్నల్ ఆఫ్ లెనిన్ బర్గ్ సొసైటీ

**27. నిర్మాణస్వామ్య అవయవాలను గుర్తించండి.**
ఎ. పక్షుల రెక్కలు బి. గబ్బిలం రెక్కలు
సి. తిమింగలాల్లో వాజాలు
డి. చిరుతలో కాళ్ళు
ఇ. చుంచు ఎలుకల్లో కాళ్ళు
1. ఎ,బి,సి,డి 2. ఎ,సి,డి,ఇ
3. ఎ,బి 4. డి,ఇ

**28. తప్పుగా జతపరచిన దానిని గుర్తించండి?**
1. హెూమో హబిలస్ :1.62 – 2.5 మిలియన్ సం.
2. హెూమో ఎరెక్టస్ : 1–1.8 మిలియన్ సం.
3. హెూమో సెపియన్స్ :10000–15,000మి. సం.
4. హెూమో సేపియన్స్ నియాండర్త్ లెన్సిస్ : 100000 – 40,000 వేల మిలియన్ సం.

**29. మెండల్ ఏక సంకరణ ప్రయోగంలో సమయుగ్మజ పసుపు, విషమయుగ్మజ పసుపు, సమయుగ్మజ ఆకుపచ్చ విత్తనాల శాతం?**
1. 50:25:25 2. 25:25:50
3. 25:50:25 4. 50:30:20

**30. విభిన్న లక్షణాలు తల్లిదండ్రుల నుండి సంతతి పొందే ప్రక్రియను ఏమంటారు?**
1. అనువంశికత 2. వంశపారంపర్యం
3. 1 & 2 4. జీవ పరిణామం.

**జవాబులు :** 1)3, 2)2, 3)2, 4)4, 5)2, 6)2, 7)1, 8)4, 9)3, 10)4, 11)1, 12)3, 13)2, 14)3, 15)4, 16)3, 17)3, 18)4, 19)2, 20)2, 21)1, 22)1, 23)4, 24)1, 25)3, 26)3, 27)2, 28)3, 29)3, 30)1

D. Sai Sree Reddy
Content Writer



## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఏప్రిల్ 14 - ఏప్రిల్ 20**

- పాకిస్తాన్ మరో 2,239 మంది ఆఫ్ఘన్ శరణార్థులను దేశం నుండి బహిష్కరించింది.
- భగవద్గీత మరియు నాట్యశాస్త్రం యునెస్కో ప్రపంచ జ్ఞాపకాల రిజిస్టర్‌లో చేర్చబడ్డాయి.
- ఇజ్రాయెల్ తాజా కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. యుద్ధాన్ని ముగించడానికి బందీలందరినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది.
- అమెరికా యుద్ధ విమానాలు యెమెన్ రాజధాని సనా సహా పలు నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి.
- గాజాపై ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో 90 మంది మరణించారు.
- భారతీయులకు ఈ ఏడాదిలో 85 వేల వీసాలు జారీ చేసినట్లు ఢిల్లీలోని చైనీస్ ఎంబసీ ప్రకటించింది.
- చైనాలోని షెన్జెన్ నగరంలో ఏప్రిల్ 4 నుంచి 13 వరకు జరిగిన ప్రతిష్టాత్మకమైన 'మిసెస్ గ్లోబ్ ఇంటర్నేషనల్-2025'లో గురుగ్రామ్ కు చెందిన అనురాధ గార్గ్ విజేతగా నిలిచారు.
- పసిఫిక్ దీవుల దేశం తువాలులో ఈ నెల 15న మొదటి ఏటీఎంను ప్రధాని ఫెలెటి టియో ప్రారంభించారు.
- కశ్మీర్‌ను తాము మరిచిపోలేమని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ అన్నారు. ఆయన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. జమ్మూకశ్మీర్ భారత అంతర్భాగమని స్పష్టం చేసింది.
- ప్రపంచ వ్యాప్తంగా 100 మంది అత్యంత ప్రభావశీలుర జాబితా-2025ను ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ వంటి ప్రముఖులకు చోటు దక్కింది.
- ప్రపంచంలోనే మొట్టమొదటి స్పెర్మ్‌రేస్‌కు లాస్ ఏంజెల్స్ ఈ నెల 25న ఆతిథ్యం ఇవ్వబోతున్నది. పురుషుల్లో సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుండటంపై అవగాహన కల్పించేందుకు స్పెర్మ్ రేసింగ్ అనే స్టార్టప్ కంపెనీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. హాలీవుడ్ పల్లాడియంలో ఈ పోటీ నిర్వహిస్తారు.

## రాష్ట్రీయం

**ఏప్రిల్ 14 - ఏప్రిల్ 20**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూలు కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణ రిజర్వేషన్లపై మార్గదర్శకాలను జారీ చేసింది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఎస్సీ పరీక్ష కు గరిష్ట వయోపరిమితిని 42 నుంచీ 44 సంవత్సరాలకు పెంచింది.
- అమరావతి నిర్మాణంలో భాగంగా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణతో పాటు ఉన్నతాధికారుల బృందం గుజరాత్‌లో పర్యటించి, సర్దార్ పటేల్ విగ్రహం, గిఫ్ట్ సిటీ, సబర్మతి రివర్ ఫ్రంట్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను పరిశీలించింది. అమరావతిలో భారీ విగ్రహాలు, రివర్ ఫ్రంట్అభివృద్ధి కోసం ఈ అధ్యయనం చేస్తున్నారు
- జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగానికి అవసరమైన ధ్రువ ఇంధన వాహనం మహేంద్రగిరి నుంచి శ్రీహరికోటకు చేరింది.
- తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌కు రూ.516.40 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు నిర్మించనున్నారు






## జాతీయం

**ఏప్రిల్ 14 - ఏప్రిల్ 20**

- ఆక్సియమ్-4 మిషన్లో భాగంగా భారత్‌కు చెందిన వ్యోమగామి శుభాన్షు శుక్లా వచ్చేనెల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పయనించనున్నారు. భారత వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకోనున్నారు. శుభాంశు శుక్లా, అక్కడ వోయేజర్ టార్డిగ్రేడ్స్ (నీటి ఎలుగుబంట్లు)పై ప్రయోగాలు చేయబోతున్నారు.
- భారతదేశ వారసత్వ సంపదలు భగవద్గీత, భరత ముని రచించిన నాట్యశాస్త్రం రాతప్రతులు యునెస్కోకు చెందిన మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్లో చోటు దక్కించుకున్నాయి.
- పంజాబ్‌లో 14 పేలుళ్ల సంఘటనలకు సూత్రధారి అయిన హ్యాపీ పాసియా అలియాస్ హర్ప్రీత్ సింగ్‌ను అమెరికాలో అరెస్టు చేశారు.
- న్యాయ వ్యవస్థ తన పరిధులు దాటి జవాబుదారీతనం లేని సూపర్ పార్లమెంట్‌లా పనిచేస్తోందని ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధనఖడ్ అన్నారు. 201 అధికరణ కింద రాష్ట్రపతి విధులు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను నిర్ణీత గడువులోగా ఆమోదించాలంటూ రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఉప రాష్ట్రపతి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



- ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం వక్ఫ్ (సవరణ) చట్టం 2025ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపింది.
- సౌర కుటుంబం ఆవల ఉన్న కే2-18బీ గ్రహంపై జీవానికి మూలమైన ఆనవాళ్లు ఉన్నట్లు భారత సంతతి శాస్త్రవేత్త ప్రొఫెసర్ నిక్కీ మధుసూదన్ గుర్తించారు. కేంబ్రిడ్జ్ వర్సిటీ పరిశోధకుల బృందం ఆయన నాయకత్వంలో 120 కాంతి సంవత్సరాల దూరంలో ఆ ప్లానెట్ ఉన్నదని చెప్పింది.
- నాలుగు జిల్లాలకే నక్సల్స్ పరిమితమైనట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారన్నారు.
- తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేరును సీజేఐ సంజీవ్ ఖన్నా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి 23వ లా కమీషన్ చైర్పర్సన్‌గా నియమితులయ్యారు.
- ఉర్దూ భాష ఇండియాలోనే పుట్టిందని, అది ప్రజల భాష అని, దాన్ని ఓ మతానికి అంటకట్టడం సరికాదు అని సుప్రీంకోర్టు తెలిపింది.
- దేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాకు కేవలం 15 మంది జడ్జీలు మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 50 మంది న్యాయమూర్తులు ఉండాలని 1987లో లా కమిషన్ సిఫార్సులు చేసింది.
- విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించడానికి మార్గదర్శకాలను రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను కోరింది.
- ఆసియా అండర్-18 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో షాట్‌పుట్‌లో నిశ్చయ్ 19.59 మీటర్లు దూరం విసిరి రజతం సాధించాడు.
- సతీసమేతంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ భారత్ వచ్చారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్‌కు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఘన స్వాగతం పలికారు

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏయూఈఈటీ-2025 షెడ్యూలు**

సెల్ఫ్ సపోర్ట్ విధానంలో నిర్వహించే ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏయూఈఈటీ-2025)కు ఈ నెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డీఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.750 అపరాధ రుసుముతో మే ఒకటో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే మూడో తేదీన హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి, మే ఐదో తేదీ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. మే 9వ తేదీ ఫలితాలను విడుదల చేస్తారు.

**టీజీఆర్‌జేసీ-సెట్ దరఖాస్తుకు ఏప్రిల్ 23 ఆఖరు తేదీ**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీఆర్‌జేసీ-సెట్ పరీక్షల దరఖాస్తుకు 23 ఆఖరు తేదీ. ఆసక్తిగల విద్యార్థులు సంస్థ వెబ్‌సైట్ ద్వారా 200 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి.

**ఐఏఎస్ ట్రైనీలలో 41 శాతం మహిళా అధికారులు**

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ 2023 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆఫీసర్ ట్రైనీస్ (ఓటీ)లతో జరిగిన 10వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు చరిత్రలో పెద్ద సంఖ్యలో మహిళా ప్రాతినిధ్యాన్ని ఆయన ప్రశంసించారు. అసిస్టెంట్ సెక్రటరీ ప్రోగ్రామ్‌లోని ప్రస్తుత బ్యాచ్‌లో మొత్తం 180 మంది అధికారులలో 41 శాతం మంది అంటే 74 మంది మహిళా అధికారులు ఉన్నారు. అసిస్టెంట్ సెక్రటరీ కార్యక్రమంలో భాగంగా ఐఏఎస్ ఆఫీసర్ ట్రైనీలు ఏప్రిల్ 1 నుంచి మే 30 వరకు మొత్తం 8 వారాల పాటు 46 కేంద్ర మంత్రిత్వ శాఖలకు అనుబంధంగా పని చేయనున్నారు. ఇది వారికి విధాన రూపకల్పన, కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ముందస్తు అవగాహనను అందిస్తుంది.



ప్రస్తుతం బ్యాచ్‌లో విద్యా, వృత్తిపరమైన వైవిధ్యం గర్వంగా ఉందని మంత్రి తెలిపారు. వీరిలో 99 మంది అధికారులు ఇంజనీరింగ్, చాలా మంది వైద్యం, ఇతర సాంకేతిక రంగాల నేపథ్యాలకు చెందినవారు. ఈ బ్యాచ్ యువత సగటు వయస్సు కేవలం 22 నుంచి 26 యేళ్ల మధ్య ఉంది

**SSC పరీక్షలన్నింటికీ ఆధార్ బయోమెట్రిక్**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రాబోయే పరీక్షలలో ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రామాణీకరణను అమలు చేయాలని నిర్ణయించింది. దీని ప్రకారం మే 2025 నుంచి కమిషన్ నిర్వహించే అన్ని పరీక్షలకు అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ వివరాలను పేర్కొనడంతోపాటు పరీక్ష రోజున పరీక్షా కేంద్రంలో హాజరయ్యేటప్పుడు ఆధార్ బయోమెట్రిక్ కూడా తీసుకుంటారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ గుర్తింపులను నకిలీ చేయకుండా, మోసపూరిత మార్గాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు ఆధార్ ఆధారిత ప్రామాణీకరణ సహాయపడుతుందని

**టీజీఎస్ ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్..**

తెలంగాణలో త్వరలోనే టీజీఎస్ ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ జారీచేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. బస్ డ్రైవర్లతో పాటు వివిధ కేటగిరీల్లో పోస్టుల భర్తీ చేస్తారు.

**పోస్టులు వివరాలు..**

డ్రైవర్ -2000,
శ్రామిక్ -743
డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84
డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114
డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25
అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18
అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23
సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11
అకౌంట్ ఆఫీసర్స్ - 6
మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7
మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7

**TS EAPCET హాల్ టికెట్లు**

తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (TS EAPCET) హాల్ టికెట్లు వచ్చాయి. ఏప్రిల్ 29 నుంచి మే 4వ తేదీ వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరుగనున్నాయి. టీజీ ఈఏపీసెట్ హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుంది దీని ద్వారా పరీక్ష కేంద్రాన్ని సులభంగా తెలుసుకోవచ్చు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు.

**ఫలితాలు**

తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 22న విడుదలయ్యాయి. వీటిని ఈ వెబ్‌సైట్లులో చూడవచ్చు.

1. https://tgbie.cgg.gov.in/
2. http://results.cgg.gov.in/
3. https://www.manabadi.co.in/

ఏపీ పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ 23వ తేదీన విడుదల అవుతాయి. ఈ ఫలితాలు అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in%/ https://results.bse.ap.gov.in, మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా చెక్ చేసుకోవచ్చు.